# వివాహము కంటే

# ముందు సలహాలు

(సయ్యిద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్
అయ్యదహుల్లాహు తఆలా
బినస్రిహిల్ అజీజ్ సూచనలు)



ప్రకాశకులు

**మన్సూబ బంద్ కమిటి భారత్**

**(ఖాదియాన్ - పంజాబ్)**

Notes barae counselling qabl az shadi
(explained by Hadhrat Khalifatul Masih V)
(Urdu)

(vivahamu kante mundu salahaalu)
Telugu Translation by
Hafiz Syed Rasool Niyaz

| | |
|---|---|
| First Edition in India | : 2015 |
| Copies | : |
| Printed at | : Fazl-e-Umar Printing Press Qadian |
| Published by | : Mnasuba band committee Bharat,<br>Qadian, Punjab, 143516 |
| | : Nazarat Nashr-o-Isha'at,<br>Sadr Anjuman Ahmadiyya Qadian<br>Dist:Gurdaspur, Punjab, India,143516 |

ఇతర వివరాలకు సంప్రదించగలరు

www.alislam.org
www.ahmadiyyamuslimjamaat.in
Toll Free No: 1800-3010-2131

# ముందుమాట

విశ్వాసులు, సద్బుద్ధి గల వారి కొరకు ప్రవక్తృత్వము తరువాత సత్య, స్వచ్ఛమైన ఖిలాఫత్ (ఉత్తరాధికాదిత్వము) అల్లాహ్ తఆలా తరపున ఒక గొప్ప వరము. సందేశహరుని మృతి తరువాత ఏర్పడు ఖిలాఫత్ అంధకార మార్గముల నుండి ముందుకు వెళ్లుటకు ఒక ప్రకాశించు గోపురం. ఎందుకనగా సత్యమైన ఖలీఫా జీవితములోని ప్రతి కోణమును శాసనము, దైవ అభీష్టము మేరకు ప్రకాశవంతము చేయుచు విజయవంతము, సారవంతము చేయుటకు శక్తిమేర కృషి చేయును. ఒక వైపు ప్రవర్తన, ఆధ్యాత్మిక, సంసార, జాతీయ, రాజకీయ, జీవిత సరియైన, సన్మార్గ దారులను ఏర్పాటు చేయుచు, మానవుల సమస్యలలో పవిత్రత ఏర్పాటు చేయుచు మరో వైపు దైవ హక్కులను చెల్లించుటకు దుఆలతో దృష్టి కలిగింతురు. సారాంశమేమనగా ఖిలాఫత్ మాత్రమే అన్ని రకాల అభివృద్ధికి, గొప్ప ప్రగతికి సోపానం.

వివాహ సంబంధములు, వివాహానంతర సమస్యలు చాలా సున్నితముగా యుండునను విషయము విధితమే. ఈ విషయములో సరియైన నియమ, నిబంధనలను పాటించనిచో అనేక సమస్యలు ఎదురగును. ప్రతి రోజు కలహాలు, వివాదములు తలెత్తును. తద్వారా కుటుంబ సుఖ, శాంతులు తరిగిపోవును. ఫలితముగా ఈ అశాంతి, వ్యాకులత అన్ని వైపుల నుండి ఆవహించి వినాశనము వైపు నెట్టివేయును. దీని ఉదాహరణలు ప్రతి సమాజములో కనిపించును. ప్రజలకు సరియైన మార్గదర్శనము చేయువారెవరు లేరు. అహ్మదియ్యా జమాఅత్‌లో

దైవకృపానుసారము ప్రవక్తుత్వ పద్ధతిన ఖిలాఫత్ మహా గొప్ప వ్యవస్థ ఏర్పాటైనది. ఖిలాఫత్ మార్గదర్శనములో జమాఅత్ జీవితములోని ప్రతి విభాగములో మూడు పువ్వులు ఆరు కాయలు అను రీతిలో ప్రగతి సాధించుచున్నది. వైవాహిక జీవితము, వివాహ సంబంధములలో స్థిరత్వము, పారదర్శకత కొరకు కూడ మన ప్రియమైన ఇమామ్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఎల్లప్పుడు మార్గదర్శనము, ప్రయత్నము చేయుచున్నారు. జమాఅత్ మంచి, సత్సంబంధములతో కళకళలాడాలని పదే పదే ప్రణాళికలు రచించుచు, సంస్కరణ వైపు దృష్టి మళ్లించుచున్నారు. వివాహము కంటే ముందు సలహాల గురించి సయ్యద్నా హుజూరె అన్వర్ వివిధ సందర్భములలో ఇచ్చినటువంటి ముఖ్యమైన సూచనలు, బోధనలను ఈ పుస్తకములో పాఠకులకు అందించుచున్నాము. అల్లాహ్ తఆలా దీని ద్వారా అన్ని విధాలా ప్రజలకు ప్రయోజనము కలిగించుగాక! నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్ ఆధ్వర్యములో మన్సూబ బందీ కమిటి ఇండియా ఆయా సూచనలను పుస్తక రూపములో ప్రచురించు అనుగ్రహము పొందుచున్నది. *ఫల్‌హందులిల్లాహ్ అలా జాలిక్.*

ఈ పుస్తకమును హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ తెలుగులో అనువదించగా ముహమ్మద్ లతీఫ్ షరీఫ్, ముహమ్మద్ అక్బర్ గార్లు పునఃపరిశీలించి, ప్రూఫ్‌రీడింగ్ చేసిరి. అల్లాహ్ తఆలా వారందరికి మంచి ప్రతిఫలము నొసంగుగాక! ఆమీన్

***నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్***

# విషయ సూచిక



| క్ర.సం. | విషయము | పుట |
|---|---|---|
| 1. | పరిచయం | 2 |
| 2. | వివాహము కంటే ముందు | 2 |
| 3. | వివాహమునకు అంగీకారము | 3 |
| 4. | మహెర్ హక్కు (కన్యాశుల్కము) | 3 |
| 5. | భర్త గృహము | 4 |
| 6. | కట్న, కానుకలు | 5 |
| 7. | పరస్పర బాధ్యతల ఆశాభావం | 6 |
| 8. | వ్యక్తిగత విషయముల స్పష్టీకరణ | 7 |
| 9. | వివాహ మహోత్సవము | 8 |
| 10. | వివాహ సందర్భమున సమర్పించే ఆభరణములు | 9 |
| 11. | వివాహ కానుకలు | 9 |
| 12. | హనీమూన్ | 9 |
| 13. | అబ్బాయి తల్లిదండ్రులతో కలిసి నివాసముండుట | 10 |
| 14. | ఏదేని కష్టములు ఎదురైనచో వాటిని దూరము చేయుటకు ఈ విషయములను గుర్తుంచుకొనుము | 15 |
| 15. | వీటి నుండి దూరముండుచు, జాగ్రత్తగా యుండుము | 17 |
| 16. | ఆర్థికాంశములు | 20 |
| 17. | ప్రజలకు విందు ఏర్పాటు చేయుట | 21 |

| క్ర.సం. | విషయము | పుట |
|---|---|---|
| 18. | బంధువులతో కలిసి మెలిసి యుండుట | 21 |
| 19. | సెలవులు | 21 |
| 20. | పిల్లలు | 21 |
| 21. | నగదు, ఆస్తి పాస్తులు | 22 |
| 22. | వివాహ సంబంధముల కమిటి–కెనడాకు సూచనలు | 23 |
| 23. | వివాహ సంబంధముల కమిటి–ఇంగ్లాంగ్‌కు సూచనలు | 31 |

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
(అపారదయామయుడు పరమకారుణ్యమూర్తి అల్లాహ్ పేర)

# వివాహము కంటే ముందు సలహాలు

ఈ కార్యమును దుఆతో ప్రారంభించవలెను. పరిచయములో భాగంగా భార్యాభర్తల సమక్షమున గదిలో ఉపస్థితులైయున్న మిగతా వ్యక్తుల ముందు మీరు తమ పరిచయము చేసుకోవలెను. నిష్టాపరత అను పదము వివాహ ఉపన్యాసములో ఐదు సార్లు వచ్చినది, వివాహ పునాది నిష్టాపరతపై గలదను విషయమును ప్రస్తావించవచ్చును.

ఇంటర్వ్యూ సుమారు ఒక గంట వరకు కొనసాగవలెను. అంతకంటే ఎక్కువ కాదు. ఆసక్తికరమైన పద్ధతిని అనుసరించవలెను. ఇందులో కేవలము ఉపదేశములు చేసే బదులు సంభాషణతో పాటు పరస్పరము చర్చించుకోవలెను.

**అనివార్య సూచన:**

ఈ సంప్రదింపుల సమావేశములో ధార్మిక విశ్వాసములను బోధించుట, భార్యాభర్తల శిక్షణ లేదా వారి ఆధ్యాత్మిక ప్రమాణమును పెంచుట అనివార్యము కాదు. వివాహములలో ఏర్పడే విషయముల వలన తర్వాత తలెత్తే సాధారణ సమస్యల గురించి తెలుపుట, వాటి వలన తర్వాత కష్టములను ఎదుర్కొనవలసి యుండును, ఈ కష్టముల నుండి ఎలా దూరముండవచ్చునో కూడ చెప్పుట దీని అతి ముఖ్యమైన ఉద్దేశము. ధార్మిక అవగాహన పెంచుట, సంస్కరణ, ఆధ్యాత్మిక ప్రమాణ ప్రగతి అదనపు

విషయములు. అవి క్రమ క్రమంగా పొందవచ్చునని ఆశించవచ్చును. (ఇది భార్యాభర్తలపై ఆధారపడి యున్నది.)

**పరిచయం:**

వివాహ బంధముతో ఒక్కటైన జంటల సమస్యలు పెరుగుచున్న కొద్ది (ఇతర జంటలకు ఎదురైన సమస్యల) ను భార్యాభర్తలకు తెలుపుట అనివార్యమని భావించనైనది.

మీ అవగాహన కొరకు, మిమ్ములను జాగరూకులుగా చేసి సంసిద్ధులుగా చేయుటకు ఈ సమావేశము నిర్వహించనైనది.

**వివాహము కంటే ముందు:**

(ఒక వివాహము మొదలు కాక ముందు నుండే దానిని విడదీయుటకు కారణమగు అనేక సమస్యలు ఏర్పడుచున్న విషయము ఎంతో ఆందోళనకరమైనది.)

**వివాహము కంటే ముందే తలెత్తే సమస్యల నుండి జాగ్రత్తగా యుండుము. అవి ఏర్పడి, వివాహానంతరం అవి తీవ్రముగా బహిర్గతమై వివాహములో విభేదాలను సృష్టించును లేదా నాశనము చేయును.**

వివాహము ఇద్దరు వ్యక్తుల, రెండు కుటుంబముల మధ్య జరుగును. రెండు కుటుంబముల మధ్య గల సమస్యలను పరిష్కరించుట కంటే ఇద్దరు వ్యక్తుల మధ్య గల సమస్యలను పరిష్కరించుట సులభము. ఎందుకు ? కుటుంబములో ఇద్దరు వ్యక్తుల కంటే ఎక్కువ సభ్యులుందురు. వారి ఆచారములు, అలవాట్లు, ఆచరణలు అనేక సంవత్సరముల నుండి వారితో కొనసాగినందున బలపడిపోవును. మొత్తము కుటుంబమును ప్రత్యక్షంగా

ఎదురించకూడదని భార్యాభర్తలకు సలహా ఇవ్వనైనది. మీరు స్వయముగా మీ కుటుంబము, మీ ఆచారములను ఏర్పరచుకొనవచ్చును. కాని ఇలా చేసే కంటే ముందు మీరు రెండు కుటుంబములు ఆచరించుచున్న సాంప్రదాయములను. అలవాట్లను, నడవడిని ఇస్లాంనకు పూర్తిగా విరుద్ధము కానిచో స్వీకరించుము లేదా భరించుము.

ఈ క్రింది ఉపదేశమును కూడ కౌన్సెలింగ్‌లో చేర్చవలెనని హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ సూచించిరి.

అబ్బాయి, అమ్మాయి మరో అహ్మదీతో వివాహము చేసుకోదలచినచో, ప్రస్తుత బంధుత్వమును బలవంతముగా చేయవలసి వచ్చినచో తల్లిదండ్రులు ఎక్కువ అవరోధము కలిగించకపోవడమే మంచిది. వారి కుమారుడు లేదా కూతురు ఇష్టపడుచున్న బంధుత్వమును దుఆ లేదా ఇస్తిఖార చేసిన, చేయించిన తర్వాత ఒప్పుకొనుట ఉత్తమం.

(30 జనవరి 2015)

### (I) వివాహమునకు అంగీకారము:

ఇరువురు వివాహమును అంగీకరించినారా ?

ఇద్దరిలో ఒకరిని వారి ఇష్టమునకు వ్యతిరేకముగా వివాహమునకు బలవంతము చేసినారా ?

ఇద్దరిలో ఒకరు మరొకరిని వివాహమాడుటకు ఇష్టపడుచున్నారా లేదా వేరే ఒకరిని ప్రేమించుచున్నారా ?

### (II) మెహెర్ హక్కు (కన్యాశుల్కము):

భర్త తరపున భార్యకు తప్పక చెల్లించవలసిన (కన్యాశుల్కము) అనగా మెహర్ హక్కు నిర్ణయించబడినదా ?

వివాహ మొదటి రోజు నుండే మెహర్ భార్య హక్కు. దారుల్ ఖజా (ఇస్లాం అంతర్గత న్యాయ వ్యవస్థ) కొన్ని ప్రత్యేక స్థితులలో తీర్మానించితే తప్ప ఆమెను ఆమె హక్కు నుండి దూరము చేయరాదు.

మెహెర్ హక్కును చెల్లించక పోవడానికి సమంజసమైన ఒక కారణము భార్య స్వయముగా ఈ హక్కును (భర్త తరపున కోరని లేదా ప్రేరేపించని యెడల) సంపూర్ణ ఆనందముతో విడిచిపెట్టవచ్చును లేదా అందిన తర్వాత దానిని తిరిగి ఇచ్చివేయవచ్చును.

మెహెర్ హక్కు ఇరువురి ఆంగీకారముతో నిర్ణయించబడినదా ?

ఇరువురు మెహెర్ హక్కు గా నిర్ణయించబడిన నగదును ఒప్పుకున్నారా? (వివాహ పత్రముపై సంతకము చేసే సందర్భమున ఇందులో ఎవరి తరపున కూడ మార్పు చేయబడలేదు) మెహెర్ హక్కు (నగదు/ఆభరణము) లో ఏదేని మార్పులు చేసినచో ఇరువురి అంగీకారముతో చేసినారా ?

పేరు ప్రతిష్టల కొరకు పెంచబడిన మెహెర్ హక్కు (ఈ విషయములో ఎన్నడు అడగమని అమ్మాయి తరపు వారు నమ్మకము కలిగించినను) అంగీకారము కాదు. ఈ విధముగా జరిగినచో ఎన్నడు వివాహ ప్రకటన చేయకూడదు.

### (III) **భర్త గృహము:**

సాధారణముగా నేటి సమాజములో (స్వగృహము) నుండి అమ్మాయికి వీడ్కోలు పలుకుదురు. ఆమె తన భర్త గృహానికి వెళ్లి బసచేయును. (దీనికి విరుద్ధముగా కాదు) కొన్ని సందర్భములలో పరస్పర అంగీకారము, ఒప్పందముతో పలు ప్రత్యేక స్థితులు ఏర్పడును.

అమ్మాయి (భర్త) తల్లిదండ్రుల గృహములో, (అతని) తల్లిదండ్రులతో కలిసి నివాసముందునా, అదే భర్త గృహముగా భావించబడునా ? అను విషయము సందేహము లేకుండా స్పష్టము కావలెను.

తల్లిదండ్రులతో నివసించే ప్రత్యేక కాలము పరస్పర అంగీకారము, ఒప్పందముతో నిర్ణయించబడినదా ? లేనిచో ఈ ఏర్పాటు సుదీర్ఘ కాలము వరకా లేదా తాత్కాలిక సమయము వరకా ? ఆరంభములో స్పష్టము చేయవలెను. ఇరువురికి ఈ విషయము స్పష్టము చేయడమే కాక ఈ విషయమును ఇరువురు అంగీకరించుట తప్పనిసరి.

భర్త గృహము అతని తల్లిదండ్రులతో కాక విడిగా యుండునని ఏదేని పరస్పర అంగీకారము లేదా ఒప్పందము కుదిరినదా ? ఇటులైనచో గృహోపకరణాలు (ఫర్నీచర్ మొ॥) గురించి ఒకరు మరొకరితో ఎలాంటి ఆశలు పెట్టుకున్నారు ? సాధారణముగా అమ్మాయి తరపున వంట గది గిన్నెలు, కత్తి మొ॥ సామాగ్రి అందింతురని ఆశించెదరు. ఇదే కాక (పద్ధతి ప్రకారము) పడక గది ఫర్నీచర్ మొ॥ సామాగ్రి కూడ అందించుట అమ్మాయి తరపు వారి బాధ్యత. ఇతర వస్తువులు (బల్ల, కుర్చీలు, సోఫా, విద్యుత్ ఉపకరణాలు మొ॥) వస్తువుల బాధ్యత అబ్బాయి తరపు వారిది. ఈ విధముగా ఇచ్చిపుచ్చుకొను ఈ వ్యవహారము స్వచ్ఛందముగా జరుగను. ఒకరు మరొకరిపై ఎలాంటి ఒత్తిడి తేకూడదు. తమపై బలవంతముగా చేయబడినదని ఇరువురిలో ఎవరికైనా అనిపించినదా ? వారు (దీని గురించి) గల ప్రశ్నలతో సంతోషము, ఆనందముగా యున్నారా ? లేదా వారు వివాహము కంటే ముందే ఈ విషయములో ఏదేని సమస్యను పరిష్కరించదలచిరా?

### (IV) **కట్నా కానుకలు:**

దీనిని అమ్మాయి తన వెంట తన నూతన గృహమునకు తీసుకొచ్చును. ఆంహజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుమార్తె హజ్రత్ ఫాతిమా రజియల్లాహు తఆలా అన్హా వివాహము చేయించినప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం వారికి వంటగది సామాగ్రి, పరుపు మొ॥ వాటిని వెంట

పంపిరి. కట్న, కానుకలు దీని పరిధిలోకి వచ్చును.

1. తాను స్వయము సమంజసముగా భావించని వస్తువు ఇవ్వడానికి ఏ ఒక్కరి పై బలవంతము చేయబడినదా ? కట్న, కానుకలలో ఇవ్వబడునది పూర్తి అంగీకారముతో ఇవ్వవలెను.

2. కట్న, కానుకలు ప్రభావితము చేయుటకు లేదా ఒక అవసరాన్ని పూర్తి చేయుటకు ఇచ్చుచున్నారా ? నిష్టాపరతను దృష్టియందుంచుకొని చేసిన పనిలోనే అల్లాహ్ సంతృప్తి యుండునని గుర్తుంచుకొనుము.

3. నవ దంపతులను గృహములో బస చేయించుటకు కట్నపు నగదు అసాధారణముగా పెరిగినదా ? ఇరువురు దీనితో సంతోషముగా యున్నారా? తన కుటుంబ పోషణ కొరకు ఆదాయము ఆర్జించలేనని తనకు అధిక కట్న, కానుకలు ఇచ్చినారని వివాహానంతరం అల్లుడు భావించినప్పుడు కొన్ని సందర్భాలలో వివాహములు చెరిగిపోవును.

4. ఆర్థిక ఇబ్బంబుదల వలన, విదేశము నుండి వచ్చినందుకు లేదా ఏదేని ఇతర కారణములచే అమ్మాయి వారు (ప్రవక్త పద్ధతి) ప్రకారము కట్న, కానుకలు ఇవ్వలేని స్థితిని అబ్బాయి సంబంధీకులు అర్థము చేసుకొని అంగీకరించినారా? ఈ విషయము తర్వాత అసంతృప్తులకు కారణమగుచున్నచో వివాహ కార్యమును ముందుకు కొనసాగించుట మంచిది కాదు.

## (V) **పరస్పర బాధ్యతల ఆశాభావం:**

1. ఇరువురి మధ్య దీని గురించి చర్చలు జరిగినను ఇప్పుడు దాని గురించి వినుట, పూర్తిగా తెలుసుకొనుట మంచిది. అమ్మాయితో ఏమి ఆశించబడును ? ఆమె ఇంటి పని, వంట, గృహమును శుభ్రముగా నుంచునట్టి మొ॥ పనులు చేయును. అబ్బాయితో ఏమి ఆశించబడును?

ఉద్యోగమునకు పోవును, ఇంటి పనులలో సహాయము మొ॥ చేయును. ఇరువురు తమ తమ పాత్రలతో సంతృప్తిగా యున్నారా? వివాదమునకు దారి తీయు విషయములు ఏమి లేవు కదా. ఉదా॥ గృహములో నివసించుచున్న ఇతర అన్నదమ్ములు, ఆడపడుచులకు అనగా మొత్తం కుటుంబమునకు వండును, దుస్తులు ఉతుకును, మొత్తం ఇంటిని శుభ్రపరచునని అమ్మాయితో ఆశించడం. భార్యను సంవత్సరంలో ఒక సారి సెలవులలో విహారమునకు విదేశాలకు తీసుకెళ్లునని అబ్బాయితో ఆశించడం.

2. తన నూతన గృహములో ఒక రోగికి సేవలు చేయాలను విషయము అమ్మాయికి తెలుసా ? బహుశా ఒక నర్స్ లాగా ? అమ్మాయి కుటుంబము ఇబ్బందులలో యున్నచో లేదా అకస్మాత్తుగా ఏదేని ఆపదలో పడినచో వారికి ఆర్థిక సహాయము చేయవలసివచ్చునను విషయము వరునికి తెలుసా?

**వ్యక్తిగత విషయముల స్పష్టీకరణ**

1.ఒకరికి మరొకరి ఈ క్రింది విషయములు ఇరువురికి తెలుసునా ?

1.అ. ఆరోగ్యము–ఇరువురికి గతములో యున్న లేదా ప్రస్తుతము యున్నటువంటి ఆరోగ్య సమస్యలను పరస్పరం తెలుపుకొన్నారా?ఉదా॥ అస్తమా తీవ్రత, నిస్సందేహముగా మందులు తీసుకున్నందున అది ఇప్పుడు అదుపులోనే యుండవచ్చును. ఏదేని శాశ్వత వ్యాధి అనగా depression, thyroid, diabetes మతి స్థిమితం మొ॥. ఇటువంటి విషయములు నిజాయితితో చెప్పనిచో ఎంతో ద్వేషముతో వివాహములు విచ్ఛిన్నమగును.

1.అ. మొదటి వివాహములు, భార్యలు (పురుషుని కొరకు), మొదటి సంతానము, మొదటి నిశ్చితార్థములు మొ॥.

1.ఆ. వ్యక్తిగత అలవాట్లు – ఉదా॥ పొగ త్రాగడం, మత్తు పదార్థం

సేవించడం. గతములో మద్యపానం లేదా మత్తు తీసుకోవడం. గతములో ఇటువంటి అలవాట్లు యుండి ఇతర వ్యక్తులకు తెలిసి యున్నచో తమకు కాబోయే జంటకు దీని గురించి స్పష్టముగా తెలుపుట మంచిది. తర్వాత ఈ విషయములు తెలిసినచో విశ్వాసము తక్కువున్నందున, విషయములను స్పష్టముగా తెలుపనందున వివాహ బంధము ఘోరంగా పటాపంచలు అయ్యే అవకాశమున్నది.

2. పని లేదా ఆదాయ మార్గము. మీరెక్కడ, ఏ పని చేయుచున్నారో విడమరచి చెప్పవలెను.

3. అమ్మాయిలు ఉద్యోగము చేయు కోరిక కలిగియున్నచో చెప్పవలెను.

4. పిల్లలు తొందరగా కావాలా లేదా ఆలస్యముగా కావలెనను కోరిక.

5. అత్తగారింటి వారు కలిసేందుకు క్రమంగా రావడం ఇష్టమా లేదా.

6. జమాఅత్ కార్యములలో పాల్గొనుట ఇష్టమా లేక ఆశించరా.

7. నమాజ్, జమాఅత్ సమావేశములలో క్రమంగా పాల్గొనుట.

8. చందా చెల్లించుట, జమాఅత్ కార్యక్రమములో పాల్గొనుట.

(VI) **వివాహ మహోత్సవము:**

1. వివాహము సందర్భమున ఆచరించు కొన్ని ఆచారములు, అలవాట్లు ఒక కుటుంబములో చాలా సాధారణముగా భావించబడును, కాని వాటిని ఇతర కుటుంబములో పొరపాటుగా భావించబడును. ఉదా॥ ఒక కుటుంబము తరపున ఇతర కుటుంబ సభ్యులందరికి కానుకలు సమర్పించుట.

2. వివాహ మహోత్సవములో ఉదా॥ అమ్మాయికి వీడ్కోలు పలికే, అబ్బాయి విందు సందర్భమున ఎవరెవరికి ఆహ్వానము పంపవలెను, ఎవరెవరికి ఆహ్వానము పంపకూడదు.

3. ఊరేగింపు (అబ్బాయి తరపున బయలు దేరు వివాహ బృందము)

(VII) **వివాహ సందర్భమున సమర్పించే ఆభరణములు:**
వివాహ సందర్భమున సమర్పించు ఆభరణముల గురించి ముందే స్పష్టముగా చర్చించుకుంటే తప్ప అవి వివాహ వాగ్దానములోనే లెక్కించబడును. ఈ విషయమును వివరముగా అర్థము చేసుకోవలెను. లేనిచో బంధుత్వము తెగిపోయిన తర్వాత వాటిని తిరిగి ఇవ్వవలసి యుండును.

**వివాహ కానుకలు**

వివాహము సందర్భమున సమర్పించు కానుకలు, కానుకలే. ఎవరికి ఇచ్చినారో అవి వారి స్వంతమగును. స్వీకరించిన వారు వాటిని ఇష్టానుసారముగా ఉపయోగించవచ్చును. కాని అత్తగారింటి తరపున సమర్పించబడిన కానుకల ప్రాముఖ్యత తెలియుటకు వాటిని చాలా జాగ్రత్తగా చూసుకోవలెను. అత్తమ్మ తరపున మీకు ఏవేని దుస్తులు కానుకగా లభించినచో, అవి మీకు ఇష్టము లేకున్నను ఒకటి రెండు సార్లు ధరించి కనపడవలెను. ఇదే విధముగా కట్న, కానుకలలో లేదా బరీలో ఇవ్వబడిన దుస్తులను కూడ ప్రజల ముందు ధరించవలెను. తద్వారా కానుకగా ఇచ్చిన ప్రజలకు కనిపించవలెను. మీ ఇష్టాలు, అయిష్టాలన్ని ఇతర కుటుంబము వారికి ముందే తెలియుట సాధ్యము కాదు. వారు తమ తరపున ఉత్తమోత్తమునకు ప్రయత్నించిరి. ఈ ప్రయత్నమును గౌరవించినట్లు చూపనిచో చాలా చెడు ప్రభావము మొదటి నుండే పడును. మీరు కృతజ్ఞతలు తెలుపువారిగా కనిపించుటకు మనసుని ఒప్పించి, ధైర్యము చేసి వాటిని వినియోగించుము.

(VIII) **హనీమూన్:**

1. ఒక surprise (ఆశ్చర్యం) వుండునని ముందే నిర్ణయించిరా ?

కాని హనీమూన్‌పై పోక పోవడం surprise కాకూడదు. అతని ఆదాయము ఇందుకు అనుమతించనిచో ముందే ఈ విషయమును స్పష్టము చేయవలెను. ఇందులో సిగ్గు పడకూడదు. ఈ విషయములలో అస్పష్టత వలన భవిష్యత్తులో చేదు అనుభవం ఎదురగును.

2. విదేశాలకు వెళ్లదలచినచో పాస్‌పోర్ట్, రోగ నిరోధక టీకాలు మొ॥ వేయించుకున్నారా ? గమనించవలెను. అమ్మాయికి విదేశాలకు వెళ్లే విషయము తెలియనే తెలియదు. కనుక ఆమె అన్నిటిని ముందే సిద్ధముగా వుంచుకొనునని ఆశించకూడదు.

(IX) **అబ్బాయి తల్లిదండ్రులతో కలిసి నివాసముండుట:**

**1. మొదటి కొన్ని రోజులు**

1.అ. అమ్మాయి అతిథి, ఆమెకు సపర్యలు చేయవలెను.

1.ఆ. ఇంటి పనులు చేయునని ఆమెతో ఇప్పుడే ఆశించకూడదు.

1.ఇ. కుటుంబ సభ్యులందరు నూతన వధువును ఉత్తమ పద్ధతిలో ఆనందముగా స్వాగతించవలెను.

1.ఈ. అమ్మాయి ఇప్పుడే తన సౌకర్యవంతమైన వాతావరణమును వీడినది. దుఃఖము, తల్లిదండ్రులతో విడిపోయిన భావములు కలిగి యుండును. ఈ విషయమును అర్థము చేసుకొని సానుభూతి చూపవలెను. ఈ సందర్భమున సానుభూతి చూపకపోవడం అత్తగారింటి వారిని కఠిన, కనికరము లేని వారిగా భావము కలిగించును. కనుక ఈ విషయమును అన్ని విధాలా దృష్టియందుంచుకోవలెను.

1.ఉ. ఇంటి పనిని చేయాలని భర్త తప్ప మరో వ్యక్తితో అమ్మాయి అనకూడదు. ప్రత్యేకముగా అత్తమ్మ, మరదలు ఈ విషయము పట్ల జాగ్రత్త పడవలెను. ఈ విషయములను కూడ ఒక సంభాషణలో భాగంగా చేయవలెను, తప్పక, కఠినము, భయపెట్టు విధములో అనకూడదు.

అమ్మాయిని ఎంతో సున్నితముగా, క్రమ క్రమంగా తమ గృహ వాతావరణములో చేర్చవలెను. బలవంతముగా తమ గృహములో సభ్యురాలిగా చేయుటకు ప్రయత్నించకూడదు.

1.ఊ. కుటుంబములోని ప్రతి ఒక్కరు కుటుంబ కార్యములలో పాల్గొను విధముగా కుటుంబ పనులను నిజాయితిగా విభజించవలెను. అమ్మాయి బానిస లేదా పని మనిషిగా ఇంటికి రాలేదు.

**2. క్రొత్త అలవాట్లు లేదా పద్ధతులు:**

వివిధ కుటుంబములలో వివిధ పద్ధతులు యుండునను విషయమును గుర్తుంచుకోవలెను. కనుక ఈ విషయము పట్ల జాగ్రత్తగా యుండవలెను. వారి పద్ధతి మీకు భిన్నముగా యున్నచో మీ పద్ధతిని వారిపై బలవంతముగా రుద్దుటకు ప్రయత్నించకూడదు. వారి అలవాట్లు లేదా పద్ధతులను ఎగతాళి చేయకూడదు. గౌరవము, వివేకము, మంచి ఆలోచనతో సదా వ్యవహరించుము.

**3. ప్రతి కుటుంబములో బాంధవ్యాలలో తేడా యుండును:**

ప్రతి కుటుంబములో పరస్పరం బంధములలో తేడా యుండును. ఒక కుటుంబములో తల్లి అన్ని నిర్ణయములు తీసుకొనుట సాధ్యమైనట్లే ఇతర కుటుంబములో అందరి కంటే పెద్ద కుమారుడు లేదా తండ్రి మొ॥ యుండవచ్చును. ఇంకో విషయమేమనగా ఒక కుటుంబములో కొన్ని ప్రత్యేక నిర్ణయములు ఒకే వ్యక్తి తీసుకునే అవకాశము కూడ గలదు. భార్యాభర్తలిద్దరు ఆరంభ రోజులలోనే ఈ విషయమును అర్థము చేసుకొని, తెలుసుకొని, అనంతరం గౌరవించవలెను కూడ. తమ పద్ధతులను ఇతరులపై రుద్దుటకు ప్రయత్నించకూడదు. వివాహ బంధము బలపడిన చాలా కాలము తర్వాత అతని సమయము వచ్చును. ఈ ఉపదేశము భార్యాభర్తలిద్దరికి గలదు.

**4. కుటుంబ సభ్యుల ఆశలు:**

1. ప్రారంభములో అమ్మాయి వధువు వలె యుండవలెను, అబ్బాయి వరుని వలె యుండవలెను. అమ్మాయి ఉదయం సిద్ధమై మంచి దుస్తులలో క్రిందికి రావలెను. అబ్బాయి కూడ అల్లుని వలె తమ బాధ్యతలను నిర్వహించుచు తమ అత్తగారింట్లో గౌరవముగా వ్యవహరించవలెను.

2. ఎదుటి వారి తరపున ఇవ్వబడుచున్న కానుకలను గౌరవించవలెను. కానుకలను గౌరవించుట సత్‌ప్రవర్తనలలో ఒక భాగమే. అత్తగారి తరపున బహుకరించబడిన దుస్తులు లేదా మణిహారమును ధరించుట సత్‌ప్రవర్తనలలో పరిగణించబడటమే కాక అది మంచి ప్రభావమును చూపును.

3. కోడలు తమ అత్త, మామలను గౌరవించవలెను. కుమారుడు కూడ తమ తల్లిదండ్రులకు చాలా గౌరవము ఇవ్వవలెను. వధువు రాకతో ఇందులో ఎలాంటి తగ్గుదల రాకూడదు.

**5. ఇంటి ఇబ్బందులు:**

1. అనేక సందర్భాలలో ఇరు పక్ష తల్లిదండ్రులకు తమ సంతానమును పోగొట్టుకునే భావము తప్పక కలుగును. ఎందుకనగా ఇప్పుడు వారి సంతానము వారికి పరిమితము కాక ఇతరులతో బంధము ఏర్పరచుకొనెను. ఇది జరగవలసినదే కావున దీనిని అర్థము చేసుకోవలెను. ఈ విషయము కనిపించినచో కోపము లేదా బాధను భావించకూడదు. దీనిపై సహనము పాటించవలెను. దీనిని అంతము చేయుటకు ఉత్తమ మార్గమేమనగా వ్యక్తి స్వయాన కుటుంబములో భాగమై పోవలెను. ఇది ఇరువురు భార్యాభర్తలకు తప్పనిసరి.

2. సాధారణముగా మరదులుతో గల సమస్యలు కష్టతరమగును. ఎందుకనగా తమ సోదరున్ని ఇతరులతో చూడుట కష్టమగును. దీనికి

అత్యంత ఉత్తమ మార్గమేమనగా సాధ్యమైనంత వరకు దీనిని విస్మరించవలెను. వారితో మిత్రుత్వము ఏర్పడుటకు కృషి చేయవలెను. మీరిద్దరి మధ్య సంయుక్తముగా ఇష్టమైన విషయములను అన్వేషించి, వాటి ద్వారా మిత్రుత్వము ఏర్పరచుకోవలెను.

**6. పరస్పర ఆశలు:**

**1. నమ్మకము:** ఇప్పుడు జీవితములో ఒక క్రొత్త మిత్రుడు వచ్చెను. కావున పరస్పర రహస్యమును, రహస్యముగానే యుంచవలెను. తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్కాచెల్లెల్ల కంటే మించిన మిత్రుడు వచ్చెను. కనుక ఈ నమ్మకము ఎన్నడు చెరిగిపోకూడదు.

**2. గౌరవము:** మీ ఇష్టము, అయిష్టము. మీ రుచి, కోరికలు. వీటిని గౌరవించుట మీ హక్కు అయినట్లే మీ మిత్రుని హక్కు కూడ. మీరిద్దరు విభిన్నమైన వ్యక్తులు. ఇప్పుడే ఒక్కటయ్యారు. పరస్పరము ఒకరు మరొకరి ఇష్టా ఇష్టాలను సమన్వయం చేసుకునేందుకు తర్వాత చాలా సమయము లభించును.

**3. పరస్పర అవగాహన:** భార్యాభర్తలిద్దరు ఒకరు మరొకరి ఇబ్బందులను అర్థము చేసుకోవలెను. ఇద్దరిని పరస్పరము కలిపినప్పుడు ఇద్దరికి కలిగే బాధలను అర్థము చేసుకోవలెను. పరస్పర అవగాహన అనగా ఒకరు మరొకరిని మార్చుటకు అవకాశము, గడువు ఇవ్వవలెను. ఇద్దరు సమన్వయం అగుటకు తప్పక ఎంతో కొంత కష్టము తప్పక ఎదరుగుననే భావన కలిగియుండవలెను.

**4. సహనము:** పరస్పరము ఐక్యత అసలు ఉద్దేశముండవలెను. కనుక ఒకరు మరొకరి పొరపాట్లు, కష్టములపై సహనము, ఓర్పు ప్రదర్శించవలెను. అంతము చేయుటకు కష్టతరమైన కొన్ని సమస్యలు కూడ యుండును. ఉదా॥ ఒక వ్యక్తి నిద్రించుచుండగా గురక మానలేక

పోవచ్చును. అతనికి చెమట అధికముగా రావచ్చును. లేదా ఏదేని ప్రత్యేక పద్ధతిలో దంతములను కొరకవచ్చును. మొ॥. మొ॥. కనుక సహనము పాటించి, భరించగలరు. తినే, త్రాగే విషయములలో సమస్యలు ఎదురు కావచ్చును. ఒక ప్రత్యేక విధానములో వండుట మొ॥. అప్పుడు సహనముతో భరించవలసిన అవసరముండును. దానిని అవమానముగా భావించి మీకు అత్తగారింట్లో వంట చేసే పద్ధతి తెలియదని అనకూడదు.

**5. భార్యాభర్తల సంబంధములు:** ఇటువంటి విషయముల గురించి గల సమస్యలు కేవలము భార్యాభర్తల మధ్యనే పరిమితమై యుండవలెను. ప్రత్యేకముగా మొదటి కొన్ని వారాలు ఇతరులు ఎవ్వరు జోక్యము చేసుకోవలసిన అవసరము లేదు. జంట స్వయముగా ఈ విషయములను పరస్పము పరిష్కరించుకోవలెను. అనుభవరాహిత్యమును భావాలు, సానుభూతితో పరిష్కరించవలెను.

**6. కలిసి మెలిసి సమయము గడుపుట:**

వివాహ ఆరంభ రోజులలో భార్యాభర్తలిద్దరు కలిసి మెలిసి అధిక సమయమును గడుపుదురని ఆశించబడును. ఏదేని మార్పు సంభవించలేదనే తరహాలో యుండుట సమంజసము కాదు. భవిష్యత్తులో మంచికి పునాది వేయుటకు కారణము కాదు. దీనితో పాటు ఇతర కుటుంబ సభ్యుల హక్కులను కూడ చెల్లించుట అనివార్యము.

1. తల్లిదండ్రుల, అన్నదమ్ములు, అక్కాచెల్లెల్ల హక్కులను చెల్లించుటకు ఒకరు మరొకరికి గడువు ఇవ్వవలెను. ఉదా॥ ఉదయం వారితో సమావేశమగుట లేదా భోజనము చేయుట. ఇది సాధారణమైనచో అదే విధముగా కొనసాగనివ్వండి. ఇందులో అవరోధము కలిగించకూడదు.
2. కుటుంబ ఇతర సభ్యులను విస్మరించినట్లు వారు భావించకుండా వారి బాగోగులు కూడ తెలుసుకోవలెను.

3. తమ స్వంతింటికి ఫోన్ చేసి తల్లిదండ్రుల యోగక్షేమాలు తెలుసుకొనుట, వారికి తమ స్థితిగతులను తెలుపుట.

4. మిత్రులతో సంబంధము కొనసాగించుట. వారికి తమ స్థితిగతులు తెలుపుట. కాని ఇప్పుడు పరిస్థితులు మారిపోయినవి, ప్రస్తుతము భార్యాభర్తలే అతి ముఖ్యమని గుర్తుంచుకోవలెను. ఇతరులతో గడిపే సమయమును తగ్గించవలసి యుండును. కాని అసలుకే వదిలి వేయుట కూడ మంచిది కాదు.

**7. ఆరంభ కొన్ని రోజుల తర్వాత**

ఈ రోజులు గడిచిన తర్వాత, వివాహ మహోత్సవ ఆనందము కొద్ది మేరకు తగ్గిన తర్వాత వ్యక్తి తమ జంట, అతని కుటుంబమును ఒక విభిన్న పద్ధతితో, క్రొత్త కోణములో చూడుట ప్రారంభించును. ఇంతకు ముందు విస్మరించిన విషయములు ఇప్పుడు ప్రత్యేకముగా కనిపించును. ఇది ఒక నూతన జీవితము, దీనిని సర్దుకుపోవలెనని గుర్తుంచుకోవలెను. ఒక సారి మీరు హక్కును వీడగా ఒక సారి వారు హక్కును వీడుదురు. మధ్యేమార్గమును అవలంభించుము.

## ఏదేని కష్టములు ఎదురైనచో వాటిని దూరము చేయుటకు ఈ విషయములను గుర్తుంచుకొనుము:

1. ధర్మబద్ధతను సదా గుర్తుంచుకొనుము. అనగా ఈ కార్యము అల్లాహ్ సంతృప్తికి కారణమగునా లేదా అసంతృప్తికి కారణమగునా అను విషయమును అనుక్షణం దృష్టియందుంచుకొనుము.

**2. జీవిత భాగస్వామితో సమస్యలు:** వీటిని పరస్పర సంభాషణ తరహాలో వివేకము, ఓర్పుతో పరిష్కరించవచ్చును.

**3. కుటుంబ సమస్యలు:** వీటిని కూడ పరస్పరము సంభాషణ తరహాలో వివేకము, ఓర్పుతో పరిష్కరించవచ్చును. ఈ విషయములో ఇతర కుటుంబ సభ్యులను చేర్చకపోవడమే మంచిది. ఎందుకనగా వారు తమ ఆలోచన, అవగాహన ప్రకారము ఉత్తమముగా భావించినదే తెలుపుదురు. కాని మీ జీవితము క్రొత్తది అయినందున మీరు మీ సంయుక్త రీతులు, ప్రాధాన్యముల ఫలితముగా మీ ఆలోచనలను, అలవాట్లను సిద్ధము చేసుకుంటున్నారు. వాస్తవానికి కుటుంబ సభ్యుల జోక్యము అనేక సార్లు వివాహముల తెగతెంపులకే కారణమగును.

4. వివాద సమయములు ఎప్పుడో ఒక సారి తప్పక ఏర్పడును. ఒక్కో సారి అధికమగును. కాని వాటి కంటే ముఖ్యమైన విషయములివి.

i. ఎదుటి వ్యక్తి కోపములో యున్నచో మాట్లాడక పోవడం, సమాధానమివ్వక పోవడం ఉత్తమం.

ii. ఎట్టి పరిస్థితిలో దుర్భాషలాడకూడదు.

iii. ఎదుటి వ్యక్తి కుటుంబమును తమ వివాదములో ఏమాత్రం లాగకూడదు. (మీ తల్లిదండ్రులు అట్లున్నారు, ఇట్లున్నారు. లేదా మీ బంధువులు ఇట్లున్నారు. మొ॥ మొ॥)

iv. ఎప్పుడు కఠినత్వమును అవలంభించకూడదు. (అనగా వస్తువులను విసురుట లేదా దండించుట) కఠినత్వ పద్ధతిని అవలంభించినప్పుడే పరస్పరము గౌరవము కోల్పోవుదురు.

v. చర్చను సాధ్యమైనంత త్వరగా ముగించవలెను. మీరు క్షమాపణ కోరి కూడ అ పని చేయవచ్చును. (మీ తప్పు లేకున్నను, ఎదుటి వ్యక్తి ఒప్పుకొనుటకు సిద్ధముగా లేకున్నను, కోపము తగ్గిన తర్వాత కూడ మీరు చెప్పవచ్చును) లేదా ఎదుటి వ్యక్తి మాటకు సమాధానమివ్వకుము. (ఎందుకనగా చప్పట్లు రెండు చేతులతో మ్రోగును)

6. వివాదమును పరిష్కరించనిదే నిద్రకు ఉపక్రమించకుము.

**5. వివాదములు వరుసగా సంభవించుచున్నచో:** ఇటువంటి స్థితి కొన్ని సార్లు ఏర్పడును. ఇందులో వివేకులైన పెద్దలు ఎవరి పట్ల పక్షపాతము వహించనిచో సహాయము చేయవచ్చును. కొన్ని సందర్భాలలో కుటుంబములోని చిన్న వయస్కులు లేదా మీ వయసుకు సమానమైన వారు మీ విషయములో సహాయము చేయగలరు. ఈ పద్ధతి కూడ ప్రయోజనము కలిగించనిచో రహస్యముగా బయటి నుండి కూడ సహాయము పొందవచ్చును. సంస్కరణ సమితిని లేదా తమ ప్రాంత Counsellor, Advisor ను కూడ సంప్రదించవచ్చును. ఎన్నడు దుఆల శక్తిని మరచిపోకూడదు. (రబ్బనా హబ్‌లనా మిన్ అజ్వాజినా.....) హుజూరె అన్వర్‌తో పాటు ఇతర నిష్టాపరులతో దుఆ కొరకు మనవి చేయుట తప్పనిసరి, పుణ్యకారణమగును.

**6. కుటుంబ రహస్యములు:** ఎట్లున్నను భార్యాభర్తలు పరస్పరము ఒక నూతన జీవితమును గడపవలసియుండును. ఒకరు మరొకరిపై గల నమ్మకమును వమ్ము కానివ్వకూడదు. ఇంట్లో ఏమి జరుగుతుందో ఇతరులకు చెప్పకుము. ప్రత్యేకముగా తమ నూతన ఇంటి వారి పొరపాట్లను ఇతరుల ముందు చెప్పనే చెప్పకూడదు.

**వీటి నుండి దూరముండుచు, జాగ్రత్తగా యుండుము:**

అ. ఏమి జరుగుచున్నదో అని తెలుసుకొని సహాయము తక్కువ, ఆనందము ఎక్కువ పడే వంటి బంధువులతో దూరముండుము.

ఆ. సహాయము చేస్తామని వాగ్దానములు చేయు మిత్రులు మీకు ప్రత్యేక అవసరమున్న సమయములలో అవసరము చేయనిచో వారితో దూరముండుము.

ఇ. ఏదేని లోపము గుర్తించుటకు మీ క్రొత్త కుటుంబము గురించి

తెలుసుకొనుటకు ప్రయత్నించేవారితో కూడ దూరముండుము.

**తమ జీవిత భాగస్వామితో ఒంటరిగా జీవితము గడుపుట:** మీ గత జీవితము కంటే పూర్తిగా విభిన్నమైన జీవితము కొరకు మీరు సిద్ధము కాగలరు.

అ. మీ గృహములో క్రమం తప్పకుండా ఈ విషయములు జరగవలెను.

i. కలిసే మేల్కొనగలరు, కలిసే అల్పాహారం తీసుకోగలరు. భర్తను భోజనం వండనీయకూడదు. తద్వారా అతడు ఏకముగా అల్పహారము తీసుకుంటుండగా మీరు ఒంటరిగా పరుండి వుండకూడదు.

ii. మీరిద్దరు ఏకాభిప్రాయముతో యున్నచో భర్త దుస్తులు అతడు పనికి వెళ్లేముందు ఇస్త్రి చేసి వుంచే విధముగా జాగ్రత్త పడుము.

iii. మధ్యాహ్న భోజనము కూడ వెంట పంపవలసి యున్నచో ఒక రోజు ముందే రాత్రి సిద్ధము చేయవలెను లేదా తగిన సమయము కంటే ముందే సిద్ధము చేయవలెను.

iv. రాత్రి భోజనము (ఆహారము కొరకు మధ్యాహ్నము ఇంటికి వచ్చుచున్నచో) సరియైన సమయములో సిద్ధమయ్యేటట్లు చూసుకోవలెను. అతనికి ఇష్టమున్నవి సిద్ధము చేయుటకు కృషి చేయుము.

v. ఇంటి పనులను పగలు కూడ చేయుము. అవసరమున్న చోట Hoover త్రిప్పవలెను. భోజనము సిద్ధము చేయుట, పాత్రలను శుభ్రపరచుట మొ॥ తాము ఏదో ఒక పనిలో నిమగ్నమై యుండవలెను.

vi. అతడు ఇంటికి వచ్చినప్పుడు మీరు సిద్ధమైయుండగలరు. సరియైన దుస్తులు ధరించగలరు. పని నుండి అలసి పోయి వచ్చినప్పుడు అతని భార్య రాత్రి దుస్తులలోనే అటూ ఇటూ తిరుగుచున్నట్లు చూచి అవి శుభ్రముగా యున్నను అతనికి బాధ కలుగును.

ఆ. భర్త ఇంటి నుండి పనికి వెళ్లిపోయినప్పుడు (భార్య) ఒక్క సారిగా ఒంటరిగా భావించును. డిప్రెషన్‌కు లోనయ్యే అవకాశముండును. కనుక

**మీరు ఈ క్రింది విషయముల పట్ల జాగ్రత్త పడుము:**

i. ఒంటరిగా ఎక్కువ ఆలోచించకూడదు. పనిలో నిమగ్నమై యుండవలెను.

ii. ఇంటర్నెట్ లేదా ఫోన్‌లో అధిక సమయము గడుపుట నష్టము కలిగించును.

ii. ఎల్లప్పుడు నిద్రించుట, ఇంటిని పట్టించుకోకపోవడం కూడ మంచిది కాదు.

3. ఒంటరిగా యున్నప్పుడు సమయమును మంచిగా వినియోగించుము.

1. ఇంటి వివిధ పనులకు ఒక ప్రణాళిక సిద్ధము చేసుకొనుము. ప్రతి పనిని నిర్ణీత సమయములో చేయుము.

2. భవిష్యత్తులో లాభము కలిగించే పనులలో తమను తాము నిమగ్నము చేసుకొనుము. (ఉదా॥ ఏదేని విషయములో విద్యాభ్యాసం)

3. మీ భర్త కూడ ఇష్టపడేవారితోనే మిత్రుత్వము చేయుము. భర్త అసంతృప్తితో యున్న వారితో మిత్రుత్వము చేయకూడదు. ఇది ఇద్దరి కర్తవ్యం, ఇద్దరి హక్కు.

4. ఇద్దరు తమ కుటుంబ సభ్యులకు అడపా దడపా ఫోన్ చేసి వారి పరిస్థితులను తెలుసుకొనుచు తమ గురించి తెలుపుచు దుఆలు పొందుచుండుము.

5. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకముల పఠనముతో తమ ధార్మిక అవగాహనను పెంచుకొనుచు నిమగ్నమగుము. ఇది భవిష్యత్తులో మీ సంతానమునకు మంచి ఆదర్శమును అందించుటకు ఉపయోగపడును.

6. ఇద్దరు తమ తల్లిదండ్రులతో అప్పుడప్పుడు మాట్లాడుచుండుము. పరస్పరము ఒకరు మరొకరికి హితబోధ చేయుచుండవలెను. ఇటుల అందరికి సంతృప్తి కలుగును.

## (X) ఆర్థికాంశములు

కొన్ని సందర్భాలలో వివాహ బంధములలో చెడు ఏర్పడినప్పుడు ఆర్థిక సమస్యలు కూడ తలెత్తును. కనుక ఈ సమస్యను నీతి, నిజాయితితో పరిష్కరించవలెను.

**1. ఇంటి ఖర్చులు:**

ఖర్చులు ఇద్దరి సంతృప్తి, ఇష్ట ప్రకారమున్నయా? ఒక్కో సారి భర్త ఎవరేని తమ ఒక బంధువునకు ఆర్థికంగా సహాయము చేయుదునని వాగ్దానము చేయును. ఈ విషయమును మరింత స్పష్టముగా అర్థము చేసుకోవలసిన అవసరమున్నది. అమ్మాయి తన భర్త ఆదాయము నుండి తమ బంధువునకు సహాయము చేయాలని పట్టుబట్టుట తగదు. కాని భర్త ఆదాయములోని ఒక పెద్ద భాగము భార్యాభర్తల ఖర్చుల తర్వాత ఇతరులకు అందుచున్నచో ఈ విషయమును ఆరంభములోనే స్పష్టము చేయవలెను. వివాహము కంటే ముందే ఇరువురు అంగీకారము తెలుపవలెను. కుటుంబమును ఎలా నడపాలో ఇద్దరు కలిసి నిర్ణయించవలెను. రోజువారి పనులను ఎవరు నడుపును ? సాధారణముగా ఈ బాధ్యత గృహిణిదే. కాని దీని గురించి ఏదో నిర్ణీత చట్టము లేదు. ఏ నిర్ణయమైనా సరే ఇద్దరి అంగీకారముతో జరగవలెను.

గృహిణి ఇంటి ఖర్చులను చేయవలసియున్నచో ఇంటి పనులు సక్రమంగా చేయుటకు ప్రతి వారము, ప్రతి నెల ఎన్ని డబ్బులు ఆమెకు ఇవ్వవలెనో నిర్ణయించుకొనుట అనివార్యము. దీని కొరకు సదా డబ్బులు వుండవలెను. ఎన్ని పైసలు ఇచ్చుచున్నారో, అవి సరిపోవుచున్నాయా లేదా అని కూడ అప్పుడప్పుడు తెలుసుకోవలెను.

ఇంటిని నడుపుటకు భార్యాభర్తలు తమ తమ బాధ్యతలేమిటని నిర్ణయించుకోవలెను. అనగా విద్యుత్తు బిల్లు, నీటి పన్ను ఎవరు కట్టెదరు.

ఇంటర్నెట్ బిల్లు ఎవరు భరింతురు. వాహనములో పెట్రోలు ఎవరు పోయింతురు. భీమా ఎవరు చెల్లింతురు. మొ॥
తమ వ్యక్తిగత అవసరాలను పూర్తి చేసుకొనుటకు ఇంటి ఖర్చులతో పాటు భార్యకు కొంత జేబు ఖర్చు తప్పక ఇవ్వవలెను. ఆమె స్వయముగా పని చేయుచు సంపాదించుచున్నచో ఇది అనివార్యము కాకపోవవచ్చును. ఇటువంటి పరిస్థితిలో ఇంటి పనులు పరస్పర అంగీకారముతో కావలెను.

**ప్రజలకు విందు ఏర్పాటు చేయుట:** భార్యాభర్తలు పరస్పరము తెలుపకుండా ఇంటికి రావలెనని ఎవరికి ఆహ్వానము ఇవ్వకూడదు. (మినహాయింపులు తప్ప) అల్లాహ్ హక్కు నిర్ణయించిన వారు (తల్లిదండ్రులు, రక్త సంబంధీకులు) తప్ప భార్యాభర్తలలో ఎవరికైనా సమస్య యున్న వారిని ఇంటికి పిలవకూడదు.

**బంధువులతో కలిసి మెలిసి యుండుట:** ఇద్దరి తల్లిదండ్రులతో క్రమం తప్పకుండా భేటి అగుట చాలా మంచి విషయము. ఇద్దరికి కొన్ని హక్కులు గలవు. ఇద్దరి నమ్మకమును నిలుపుకొనుటకు హక్కులను కాలరాయక పోవడం అనివార్యము.

**సెలవులు:** వివాహము చాలా ఖరీదైనది. అందుకే మొదటి సంవత్సరమే సెలవులలో విహారమునకు పట్టుబట్టుట సమంజసము కాదు. కాని ఇందుకు ఏదేని నిర్ణీత నిబంధన లేదు. ఏదేని సెలవులలో విహారమునకు వెళ్లేముందు ఇంటి ఖర్చులను దృష్టియందుంచుకోవలెను. నగదు ఎంత వరకు అనుమతి ఇచ్చుచున్నదో కూడ గమనించవలెను. మంచి విహారము దంపతులను దగ్గరికి చేయును. వారిలో తాజాదనము నింపును. కాని ఒత్తిడిలో చేసిన విహారము ఇద్దరికి ఎటువంటి ప్రయోజనము కలిగించదు.

**పిల్లలు:** పిల్లలు ఎప్పుడు పుట్టవలెనో పరస్పర అవగాహన కలిగియుండవలెను. అత్తమామల తరపున ఎలాంటి ఒత్తిడి

యుండకూడదు. కాని తమ కోరికను వెల్లడించుటలో ఎలాంటి అభ్యంతరము లేదు. పిల్లల పుట్టుక గురించి విభేదము యున్నచో దానిని వివాహానంతరం మొదటి లేదా రెండవ సంవత్సరం వివాదానికి సమస్య కానివ్వకూడదు. పిల్లలు కలుగుటలో ఏదేని సమస్య ఏర్పడే అవకాశమున్నది. ఇది వైద్యపర సమస్య కూడ కావచ్చును. వైద్యపరంగా మాట్లాడుచున్నప్పుడు సంతానలేమితనము విషయము ఇద్దరి తరపున యుండవచ్చును. కనుక ఇద్దరిలో ఒక్కరిని బాధ్యులను చేయుట సమంజసము కాదు. ఒక సంవత్సరం ప్రయత్నించిన తర్వాత కూడ సంతానము కలుగనిచో వైద్య సహాయము తీసుకోవలెను. ఇద్దరు కలిసి వైద్యుని వద్దకు పోవలెను.

**నగదు, ఆస్తి పాస్తులు:** ఇస్లాం ప్రకారము భర్త సంపాదించునది భార్యాభర్తలిద్దరిది. కాని భార్య సంపాదించినది కేవలము భార్య సొత్తు. ఆమె కోరిన విధముగా దానిని వినియోగించవచ్చును. తమకు కూడ భాగము కావలెనని భర్తలు తమ భార్యల ఆదాయమును చూడకూడదు. తమ ఆదాయము మీకు ఇవ్వవలెనని వారిని బలవంతము చేయకూడదు. భార్య కూడ కలుపవలెననే ఆలోచనతో ఇంటి ఖర్చులకు తక్కువ నగదు చెల్లించే భర్తలు తప్పు చేయుచున్నారు. భార్య తరపున ఇచ్చిన ప్రతి పైసా తాను స్వయముగా, తన సంతోషముతో ఇవ్వవలెను.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

## వివాహ సంబంధముల కమిటీ - కెనడాకు ఉపదేశములు

విద్యావంతులైన నవయువకుల ఎన్నిక ప్రాంతము చాలా ప్రత్యేకమైనదిగా యుండునని వివాహ సంబంధముల కార్యదర్శి గారు చెప్పిరి.
అందుకు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి. నీవు ముసుగు ధరించకూడదని, కొంగు వేసుకోకూడదని అమ్మాయిని అంటున్నారని కూడ విద్యావంతులైన నవయువకుల గురించి నాకు తెలిసినది. వాస్తవానికి వీరికి కౌన్సెలింగ్ నిర్వహించి ఇస్లాం బోధనలేమిటో వీరికి తెలుపవలెనని హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా తెలిపిరి.
ప్రజలలో, నూతన వివాహిత జంటలలో కొంత చైతన్యము రావలెనని నేనిప్పుడు నికాహ్ ఉపన్యాసములలో కూడ కొంత వరకు ఉపదేశించడం మొదలు పెట్టినానని హుజూరె అన్వర్ అనిరి. నా ఖుత్బాల నుండి అంశములను తీసుకొని, విజ్ఞానములను వెలికితీసి వాటిని తమ కౌన్సెలింగ్‌లో చేర్చగలరని మురబ్బీలకు కూడ నేను చెప్పుచూయుందును. బాల, బాలికల నుండి వెలువడే వివిధ ప్రశ్నలకు సరియైన సమాధానములు మీరు తెలిసియుండవలెనని హుజూరె అన్వర్ అనిరి.
నేను వివిధ సమయములలో వివిధ ఉపదేశములు ఇచ్చినాను. కనుక ఒక్క ఖుత్బాతోనే సరిపెట్టుకోక వాటన్నిటిని తీసుకోగలరు.
**హుజూరె అన్వర్ ఇట్లనిరి:** వివాహ ఉద్దేశమేమిటో కౌన్సెలింగ్‌లో తెలుపవలెను. దీని గురించి ఇస్లామీయ బోధన ఏమిటి ? మీ ఆలోచన

ఏమిటి ? మీరెక్కడి నుండి వచ్చినారో తెలుపగలరు. ఏ వంశముతో మీకు సంబంధము గలదు. మీ పెద్దలు ఏ ఏ త్యాగములు చేసిరి. అనంతరం అల్లాహ్ వారిని ఏ విధముగా అనుగ్రహించెను. కనుక ఇప్పుడు మీరు ఇహలోకమునే ప్రేమించక అల్లాహ్ శుభముల, అనుగ్రహములకు కృతజ్ఞతలు తెలుపుట ఏమనగా మీరు ధర్మమును అవలంభించుము, తమ వంశ సత్కార్యములు, నిష్టాపరతను పాటించుచు, తమ వంశ గౌరవమును రక్షించుము.

అసలు విషయము సత్కార్యము, నిష్టాపరత కలిగియుండుట అని హుజూరె అన్వర్ అనిరి.

**హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి:** ఇక్కడ కెనడా, అమెరికా, పశ్చిమ దేశములలో కొందరు అబ్బాయిలు అసమంజస కార్యములలో నిమగ్నమగుదురు. కనుక కొన్ని లోపములు వారిలో ఏర్పడును. కొన్ని సందర్భాలలో శిక్షణ ఇచ్చి, నచ్చజెప్పినచో మంచి ఫలితము ఏర్పడును. కాని కొన్ని సార్లు ఫలితము రాదు. ఇదే విధముగా కొన్ని సార్లు అమ్మాయిలలో కూడ లోపములు ఏర్పడును. ఏది ఏమైనప్పటికి వివాహము కుదుర్చుకుంటున్న సమయములో ఈ విషయములు ప్రస్తావనకు రావలెను. తర్వాత వివాదములు తలెత్తకుండా యుండుటకు ఇరువురు నిష్టాపరతతో ఈ విషయములు చెప్పుకోవలెను.

**హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి:** వివాహ సంప్రదింపుల కమిటి గోప్యమును పాటించవలెను. మీపై నమ్మకముండవలెను. తమ నమ్మకమును నిలుపుకొనుము. ప్రజలకు సానుభూతి పరులుగా మారుము. అబ్బాయి పట్ల సానుభూతి పరులుగా, అమ్మాయి పట్ల సానుభూతి పరులుగా యుండుము. మీరు మీ కమిటి సభ్యుల సంఖ్యను పెంచవచ్చును. అభిప్రాయ సామర్థ్యము గల వివేకులను,

సత్కార్యులను మీరు చేర్చవచ్చును. ముబల్లిఘ్‌ను కూడ మీరు చేర్చవచ్చును. ఏ విషయము చర్చకు వచ్చినా గోప్యముగా వుంచబడుననే నమ్మకము ప్రజలలో కల్పించగలరు.

**హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి:** కొన్ని కుటుంబములు కట్న కానుకలు తీసుకరాలేదు, సంతానము కలుగడం లేదు, ఈమెకు అమ్మాయిలు మాత్రమే పుట్టుచున్నారని ఎగతాళి చేయును. అబ్బాయి తరపు వారు ఈ విధముగా అమ్మాయిని ఎగతాళి చేయడంతో విడాకులు సంభవించును. కొందరు నాయినమ్మలు, అమ్మమ్మలు పాకిస్తాన్ నుండి గ్రామీణ వాతావరణము నుండి వచ్చియున్నారు. గ్రామీణ ప్రభవాము వారిపై అధికముగా యున్నందున, వారి మూర్ఖ ఆలోచనల వలన కొన్ని సంబంధములు విచ్ఛిన్నం అగును. **హుజూరె అన్వర్ ఇట్లనిరి:** చాలా కాలము క్రితము ఇక్కడికి వచ్చిన కుటుంబములు గలవు. వారి ఆలోచన ఇక్కడి ప్రకారము మారినది. స్వేచ్ఛాయుత ఆలోచన గలదు. ఈ ఈ సమస్యలు మాకు ఎదురగుచున్నవని అబ్బాయిలు కూడ నాకు వ్రాయుదురు, అమ్మాయిలు కూడ వ్రాయుదురు. వారి ఉత్తరములన్నిటిని మీకు పంపినచో మరో పని చేయుటకు మీకు సమయమే మిగులదు.

**హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి:** తల్లిదండ్రులలో పరస్పరము నమ్మకము లేనిచో, అవగాహన లేనిచో ఈ విషయములు బంధుత్వములో సమస్యలుగా మారును. కనుక మీరు తమ వెంట ఒక మానసిక వైద్యున్ని కూడ వుంచుకోవలెను.

**హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి:** ఎటువంటి బంధుత్వమును కోరుచున్నారో అమ్మాయి, అబ్బాయిని అడగవలెను. అబ్బాయి తల్లిదండ్రులతో అమ్మాయి వుండవలసి వచ్చినచో

ఏర్పడే పరిమితులు ఏమిటి ? తల్లికి, తండ్రికి, భార్యకు గల హక్కులను చెల్లించాలని భర్తకు సూచించవలెను. హక్కులని అతనికి చెప్పవలెను. హక్కుల గురించి గల ఇస్లామీయ బోధనలను అతనికి తెలుపుము. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పంక్తులను తీసి అందించవచ్చును.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి:** శిక్షణ విభాగముపై చాలా పెద్ద బాధ్యత గలదు. ఇదే విధముగా ఖుద్దామ్ (యువకుల), అన్సార్ (వృద్ధుల), లజ్న (స్త్రీల) శిక్షణ విభాగాలపై పెద్ద బాధ్యతలు గలవు. అందరు కలిసి శిక్షణ బాధ్యతను నిర్వర్తించవలెను. **హుజూరె అన్వర్ ఇంకా ఇట్లనిరి:** ఈ ఈ పరిస్థితులు, ఈ ఈ సమస్యలున్నవని, ఈ ఈ విధముగా యుండవలెనని అబ్బాయికి, అమ్మాయికి, ఇరు కుటుంబములకు స్పష్టముగా చెప్పవలెను. తర్వాత వారు కోరిన విధముగా నిర్ణయము తీసుకోవచ్చును.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి:** లోపటి విషయములు తెలియుటకు ఖుద్దామ్ (యువకులు), లజ్న (స్త్రీలు) తమ తమ పద్ధతిలో ప్రశ్న పత్రం సిద్ధము చేయవలెను. **హుజూరె అన్వర్ ఇట్లనిరి:** ఇంగ్లాండ్‌లో నేను ఖుద్దామ్, లజ్నతో విడి విడిగా సర్వే చేయించి యుంటిని. అబ్బాయిలు, అమ్మాయిల తరపున అనేక విషయములు, వారి ప్రశ్నలు నాకు తెలిసినవి. తద్వారా నేను వాటి ఆధారముగా ఇంగ్లాండ్, జర్మనీ సమావేశముల, సభల కొరకు ఉపన్యాసములను సిద్ధము చేసియుంటిని. ఈ విధముగా సర్వే చేయించడంతో ఇరువురి అనేక సమస్యలు, చాలా ప్రశ్నలు తెలియును. వాటి ఆధారముగా శిక్షణ, సంస్కరణ ప్రణాళిక సిద్ధము చేయవచ్చును.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి:** మా అబ్బాయి సంపాదించుచున్నాడు, కనుక అతనికి సంబంధమును మేమే వెతుకుతామని కొందరి అబ్బాయిల తల్లులు అందురు. నిరుద్యోగిని జమాఅత్‌నకు అప్పగింతురు. సంపాదించుచున్న అబ్బాయి కొరకు నిరీక్షింతురు. చాలా ఆలస్యము అయిన తర్వాత

సంబంధము ఎక్కడ లభించనప్పుడు ఇతనికి సంబంధము చూడమని జమాఅత్‌ను అందురు.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి:** ఇంగ్లాండ్ పరిశీలన ప్రకారము అక్కడ 65 శాతం సంబంధములు నిలబడుచున్నవి. 35 శాతం విడాకులు తీసుకుంటున్నారు. ఇక్కడ కెనడాలో 20 శాతం విడాకులు తీసుకుంటున్నారు. మీరు ఈ సంఖ్యను కూడ తగ్గించవలెను. ఈ సంఖ్య మరింత పెరగకూడదు.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి:** అబ్బాయి గ్రంధము గల వాడని అందురు. నేడు ఏ గ్రంధము గల వారు అన్యారాధనకు పాల్పడడం లేదు. అన్యారాధకునితో వివాహ అనుమతి లేదు. కనుక తమను తాము నచ్చజెప్పుకొనుటకు వరుసగా ప్రయత్నించవలసిన అవసరమున్నది.

**హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఇట్లనిరి:** జమాఅత్ నుండి బయట వివాహము చేసుకునే అబ్బాయిలను అహ్మదియేతర మౌల్వీ, ఖాజీతో నికాహ్ చదివించుకొన్నందున జమాఅత్ నుండి తొలగించబడును.

ఎవరేని అహ్మదియేతర అమ్మాయితో అధికారికంగా అనుమతి తీసుకొని వివాహము చేసుకొన్నచో, అహ్మదీ నికాహ్ చదివించినచో అతని ప్రత్యేక పరిస్థితుల వలన అతనికి అనుమతి ఇవ్వబడును.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి:** కొందరు అహ్మదియేతర అమ్మాయిలు తమ తల్లిదండ్రుల నిరాకరణ వలన (వలి) పోషకున్ని నియమించవలెనని మనవి చేయుదురు. ప్రత్యేక పరిస్థితుల వలన జమాఅత్ వలీని నియమించును. ఇటువంటి స్థితిలో మస్జిద్‌లో నికాహ్ జరుగదు. ముబల్లిఘ్ చదివించడు. మరో చోట జరుగను. ఎవరేని అహ్మదీ మిత్రులు చదివింతురు. ఇటువంటి వివాహములో జమాఅత్ పదవిదారులు పాల్గొనకూడదని నేను ఆదేశించియున్నాను.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి:** తల్లిదండ్రులు కుదిర్చిన వివాహములో కూడ శిక్షణ లోపము గలదు. మొదటి విషయము, దుఆ, వివాహములో ధనము, అందము, కుటుంబము, వంశము, ధర్మమును చూచుదురు. మీ చూపు ధర్మముపై యుండవలెను, మీరు ధర్మమును చూడవలెనని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరని వారికి చెప్పవలెను. అబ్బాయి కూడ ధార్మికుడై యుండవలెను, అమ్మాయి కూడ ధార్మికురాలై యుండవలెను.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి:** సంబంధము వెతుకుట, నిర్ణయము తీసుకొనేటప్పుడు దుఆ చేసిన తర్వాత ఏదేని నిర్ణయము తీసుకోవలెనని మీరు వారిని దుఆ వైపు తీసుకరావలెను.

arrange marriage system (పెద్దలు కుదిర్చిన వివాహము)లో కూడ మీరు కౌన్సెలింగ్ చేయవలసిన అవసరమున్నది. ఇంటికి వెళ్లి, అమ్మాయి చిత్రములు తీసుకొని, చూచిన తర్వాత నిరాకరించుట సబబు కాదు. అమ్మాయిని విక్రయ వస్తువుగా చూచుట భావ్యము కాదు. సంబంధము కుదుర్చుకొనుటకు కూడ కొన్ని నియమములు గలవు. వాటిని పాటించవలెను.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి:** ఒక ప్రశ్నకు (కొందరు అబ్బాయి, అమ్మాయి గురించి పరిశోధన నివేదికను మురబ్బీలు, జమాఅత్ అధ్యక్షులు బంధువులకు తెలుపుదురు. తద్వారా అసంతృప్తులు మొదలగును) సమాధానముగా ఇట్లనిరి. తాము స్వయముగా ఎవరికి చెప్పకూడదని గౌ॥ మురబ్బీలు, జమాఅత్ అధ్యక్షులకు సూచించగలరు. ఏ నివేదిక వచ్చినా దానిని శిక్షణ కార్యదర్శి లేదా అమీర్‌కు అందించవలెను. ఎవరికి చెప్పాలో వీరిరువురిలో ఒకరు చెప్పవలెను. తద్వారా మురబ్బీలు, జమాఅత్ అధ్యక్షులకు జమాఅత్ సభ్యుల మధ్య గల సంప్రదింపులలో అభ్యంతరము

ఏర్పడదు. శిక్షణ కార్యక్రమములు కొనసాగును. ఏదేని కుటుంబము తన అసంతృప్తిని తెలుపదలచినచో కేంద్ర స్థాయిలో జరగవలెను. జమాఅతులలో ఇటువంటి వాతావరణము ఏర్పరచకూడదు. శిక్షణ కార్యక్రమములు సక్రమంగా జరుగుటకు కేంద్రము జమాఅత్ పదవిదారులకు సహకరించవలెను.

కొన్ని సార్లు తల్లిదండ్రుల జోక్యము వలన వివాహము జరగదని హుజూరె అన్వర్‌తో విన్నవించగా హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఎందరు తల్లిదండ్రులు ఇట్లున్నరో మీరు పరిశీలించి, వారికి నచ్చజెప్పగలరు.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి:** ఇప్పుడే నేను ఇంగ్లాండ్‌లో రెండు సంబంధములను కుదిర్చినాను. పిల్లలు సురక్షితముగా యుండుటకు వారి వివాహము చేయించగలరని మీరు తల్లిదండ్రులకు నచ్చజెప్పగలరు. అయినను వారు నమ్మనిచో, మొండిగా వ్యవహరించినచో పిల్లలు మా వద్దకు వచ్చినప్పుడు వారిని తప్పుల నుండి సురక్షితముగా యుంచుటకు మేము వివాహము జరిపింతుమని వారికి చెప్పగలరు. కాని ఇటువంటి ప్రతి సంబంధములో నాతో అనుమతి తీసుకొనుట అనివార్యము.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి:** తల్లిదండ్రులకు కూడ కౌన్సెలింగ్ అవసరమున్నది. తల్లిదండ్రులను విడిగా పిలిచి వారికి కూడ కౌన్సెలింగ్ ఇవ్వగలరు.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి:** కొందరు తల్లులు విద్యావంతులైయున్నారు. మరికొందరు తల్లులు నిరక్షరాస్యులైయున్నారు. ఇరువురి ఆలోచనలు భిన్నముగా యున్నవి. వారి ఆలోచనల, అభిప్రాయముల ప్రకారము వారికి కౌన్సెలింగ్ నిర్వహించవలెను.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి:** అమ్మాయి వివాహము తర్వాత చదువుకొనును. ఖర్చు అత్తగారింటి వారు భరింతురని నిబంధన విధింతురు. ఇది

సముచితము కాదనిరి. వివాహము తర్వాత చదవదలచినచో భర్త అనుమతితో చదవవచ్చును. లేనిచో తల్లిగారింట్లోనే చదువుకొని రావలెను. ఖుద్దామ్, లజ్నలో కూడ సంబంధముల గురించి ఒకరిని నియమించవలెనను ప్రశ్నకు సమాధానముగా **హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి:** జమాఅత్ సంబంధముల విభాగముపై అసలు బాధ్యత గలదు. ఖుద్దామ్‌లో అధ్యక్షులకు ఒక సహాయకుడు, లజ్నలో అధ్యక్షురాలికి ఒక సహాయకురాలిని నియమించి, వీరిరువురు తమ తమ పట్టికను update మాత్రము చేయవచ్చును. లజ్న తరపున జరగవలసిన అవగాహన సదస్సులు, తల్లులను, అమ్మాయిలను పిలవవలసిన, వారికి సంబంధముల గురించి చెప్పవలసిన సమస్యలు, వారికి ఇస్లామీయ బోధన అందించుట, నచ్చజెప్పుట వంటి కార్యక్రమములకై నియమిత అధ్యక్షురాలి సహాయకురాలు ద్వారా చేయవచ్చును. ఇదే విధముగా ఖుద్దామ్‌లో కూడ అధ్యక్షుని సహాయకుడు ఈ పని చేయవచ్చును. కాని వీరిరువురు మీకు క్రమం తప్పకుండా నివేదిక ఇవ్వవలసిన అవసరము లేదు. ఇది వారి వ్యవస్థ. మీ దగ్గర యున్న పట్టిక update అగుటకు మీరు ఖుద్దామ్ అధ్యక్షుని, లజ్న అధ్యక్షురాలి ద్వారా పట్టిక పొందవచ్చును. ప్రతి నెల చివరలో మీరు ఈ పట్టికను వారితో పొందవచ్చును.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

## ఇంగ్లాండ్ వివాహ సంబంధముల కమిటి
## హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా సూచనలు

❖ గత సంవత్సరం ఎన్ని సంబంధములు కుదిరినవి. ఆయా సంబంధములలో విడాకుల వరకు ఎన్ని వెళ్లినవి. ఇక్కడ కుదిరిన 270 సంబంధములలో విడాకుల వరకు ఎన్ని వెళ్లినవి.

❖ యూరప్‌లో వివాహములు విచ్ఛిన్నమగు వ్యాధి పెరుగుచున్నది. విడిపోవుచున్నారు. శిక్షణ విభాగము చాలా విశాల పని చేయవలెను. శిక్షణ విభాగము, సంస్కరణ కమిటి అందరు కలిసి పని చేయగలరు. ఇస్లామీయ బోధన ఏమిటి ? భార్యాభర్తల హక్కులేమిటని అందరికి తెలుపగలరు. వివాహము ఎందుకు చేసుకోవలెను, వివాహ ఉద్దేశములు, లక్ష్యములు ఏమిటో అను భావము అందరిలో కల్పించవలెను.

❖ వివాహ సంబంధముల విభాగ కమిటి ప్రతి నెల అమీర్ గారితో సమావేశము కావలెను. అందులో ఈ విషయములన్నిటిని చర్చించుకోవలెను.

❖ ప్రతి రెండు, మూడు నెలలకొకసారి ఖుద్దామ్, లజ్న, అన్సార్, జమాఅత్ స్థాయిలో తల్లిదండ్రులు, బాల, బాలికల సదస్సులు జరగవలెను. లజ్న విడిగా తమ సదస్సులను నిర్వహించవచ్చును.

❖ బాలికలు తప్పుడు ఆశలు, అలవాట్లు తీసుకొని వచ్చినందున కొన్ని వివాహములు విచ్ఛిన్నమగును. బాలుని ఆర్థిక స్థితులు క్రమేణ

మెరుగు పడును. ఉద్యోగము లభించును. అనంతరం వేతనము పెరుగును. ఈ విషయములకు సమయము పట్టును. కాని అమ్మాయి మొదటి రోజు నుండే తప్పుడు ఆశలు, అలవాట్లు తీసుకొని వచ్చును. ఇటువంటి వారికి సరియైన శిక్షణ ఇచ్చుట తల్లిదండ్రుల బాధ్యత కూడ.

❖ అమ్మాయిల పనులు, ఇతర కార్యక్రమములు మొ॥ తెలిసిపోవును. అబ్బాయిల పనులు, ఇతర కార్యక్రమములు మొ॥ ఎలా యున్నాయో కూడ తెలుసుకోవలెను. ఇవి శిక్షణ విషయములైనను తర్వాత వివాహ సంబంధముల సమస్యలకు కారణమగుచున్నవి.

❖ వెబ్‌సైట్‌లో ఫోటో రాకూడదు. కాని రక్షణ ఎలా యుండును. ఎవరికి సంబంధము చూచుచున్నారో వారి గురించి తప్పుడు విషయములు ఇతరులకు లేదా ఎక్కడ సంబంధము చూచుచున్నారో వారికి తెలిపేవారు కొందరుంటారు. వీరి వివాహములు విడాకులుగా మారినప్పుడు అమ్మాయి సంబంధము మరో చోట కుదరకూడదని వీరు అమ్మాయిపై తప్పుడు ఆరోపణలు చేయుదురు. నాకు తెలిసినప్పుడు నేను వారిని జమాఅత్ నుండి తొలగింతును.

❖ ఏ అబ్బాయిని అయినా ఇతరులపై తప్పుడు ఆరోపణ చేసి, అనుమానమునకు గురి చేసినచో నాకు నివేదిక అందవలెను. సంస్కరణ కమిటీ తన పని తాను చేసినా నాకు కనీసం నివేదిక రావలెను.

❖ వివాహ సంబంధము గురించి ఏదైనా ప్రతిపాదన ఎక్కడి నుండైనా వచ్చినచో దానిని పరిశీలించవలెను. ఈస్ట్ లండన్ నుండి వచ్చిన ఒక ప్రతిపాదనను మీకు పంపించితిని.

సదస్సులు నిర్వహించవలెనని హుజూరె అన్వర్‌కు మనవి చేయగా హుజూరె అన్వర్ ఇట్లు సూచించిరి. "ఇప్పుడు నిర్వహించవలెనను" విషయమును వీడి "నిర్వహించబడెను" కు రాగలరు. 8 నిర్వహించిబడినవని హుజూరె

అన్వర్‌కు విన్నవించబడెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈస్ట్ లండన్ జమాఅత్‌లో సమస్యలు అధికముగా యున్నవి. ఇటు వైపు దృష్టి సారించగలరు. బ్రెడ్ ఫోర్డ్, హిడిల్స్ ఫీల్డ్‌లో కూడ సమస్యలు ఎక్కువగానే యున్నాయి. ఈస్ట్ లండన్‌లో లబ్ధి పొందుచు జమాఅత్ వ్యవస్థకు వ్యతిరేకముగా అపోహలు కలిగించుటకు కృషి చేయుదురు.

❖ మీ సిబ్బంది ప్రజలతో ఎంతో జాగ్రత్తగా, మృదు సంభాషణతో వ్యవహరించవలెను. ప్రజలు ఏమైనా అనవచ్చును. ప్రజలు మీ వివాహ సంబంధముల/వసియ్యత్ కార్యాలయ సమాధానములు విన్నప్పుడు అపోహకు గురి అగుదురు.

❖ వివాహ సంబంధముల గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలము నుండి నేటి వరకు క్రోడీకరించిన సూచనలను రబ్వా నుండి తెప్పించుకోగలరు. వాటి పునఃపరిశీలన జరుగుతుంది.

❖ సమానత్వము నిర్ణయించవలెను. పాకిస్తాన్‌లో ముఘల్, సయ్యద్ మొ॥ వంశమే సమానత్వము. కాని ఇక్కడ విదేశములో వివిధ జాతులున్నవి. ఆఫ్రీకా, అమెరికా, యూరప్‌లో సంబంధములు గలవు. వివిధ జాతులలో సంబంధములు గలవు. వీటన్నిటిని గమనించవలెను.

వివాహ సంబంధము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక పంక్తిని హుజూరె అన్వర్ ప్రస్తావించిరి. ఇది అల్‌ఫజల్ రబ్వా 24 డిశంబర్ 2010 సంపుటిలో ప్రచురితమైనది.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి.** దీని ప్రాముఖ్యత వంద సంవత్సరముల క్రితం యున్నట్లు నేడు కూడ గలదు. వారొక రిజిస్టర్ సిద్ధము చేసి అందులో రికార్డు భద్రపరచుచున్నారు.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి.** గుల్గత్ పాకిస్తాన్ వారిని ఉదహరించి హుజూరె

అన్వర్ ఇట్లనిరి. అక్కడ భావి తరాల రక్షణ, భావి తరాలు విద్యావంతులగుటకు ఆఘాఖానీ వంశ చదువుకున్న అమ్మాయిలు ఎనిమిది, తొమ్మిది తరగతి ఉత్తీర్ణులైన అబ్బాయిలతో వివాహము చేసుకున్నారు.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి.** వివిధ సంఘటనలు ముందుకు వచ్చును. ఉ దా॥ అబ్బాయి కెనడాకు వెళ్లి అక్కడే నివాసముండదలచెను. కాని అమ్మాయి ఇప్పుడు కెనడాకు వెళ్లనని అంటున్నది. కానిక్కడ చెప్పవలసిన విషయమేమనగా అమ్మాయిలు పంపబడుదురు, అబ్బాయిలు పంపబడరు.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి.** అబ్బాయి బంధువులు వివాహ సంబంధము కొరకు అమ్మాయి ఇంటికి పోవుచున్నప్పుడు వారికి పూర్తి పరిస్థితులు, సమస్యలు తెలిసియుండుటకే మీ పూర్తి సమాచారము సేకరించబడునని ప్రత్యేకముగా అమ్మాయికి ఇరువురు చెప్పవలసిన అవసరమున్నది. ఏమి సమాచారము లేకుండా ఇంటికి రండి, అమ్మాయిని చూడండి, అన్నపానీయాలు సేవించి తిరిగి పోయిన తర్వాత సమాధానము ఇవ్వగలరని అనుట సబబు కాదు. ముందే పూర్తి సమాచారము తెలిసినప్పుడు ఇటువంటి విషయములు తక్కువే సంభవించును.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి.** అమ్మాయి సమాచారము ఎంత వరకు తీసుకోగలరో అంత వరకు తీసుకొనుము. కాని దీనినంతటిని గోప్యముగా వుంచవలెను. ఫోటో చూసి తిరస్కరించుచున్నారని ఇంగ్లాండ్ అమీర్ గారు విన్నవించగా మొదలు పూర్తి వివరములు తెలిపి తర్వాత ఫోటో చూపగలరని హుజూర్ సూచించిరి.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి.** తల్లిదండ్రుల శిక్షణ కూడ అనివార్యమే. ఇంటి వాతావరణము మంచిగా యుండును. తల్లిదండ్రులు సంతోషముగా యున్నచో పిల్లల శిక్షణ కూడ మంచిగా అగును. వచ్చే వధువు కొరకు మంచి వాతావరణము ఏర్పడును.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి.** మీ శాఖలు వివాహ సంబంధము సమయముననే కాక సంబంధముల తర్వాత కూడ గమనించవలెను.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి.** వివాహ సంబంధముల గురించి ఖుద్దామ్, లజ్న తమ పని వారు చేయవచ్చును. కాని మీరు మీ పని చేయవలెను. వివిధ కోణములలో పరిశీలన జరుగును. వివిధ ప్రాంతముల నుండి సమాచారము అందినచో మంచిగా పరిశీలిన జరగవచ్చును. అప్పుడు పని కూడ మంచిగా జరుగును.

**వెబ్ సైట్ గురించి హుజూరె అన్వర్ ఇట్లనిరి:** పూర్తి జాగ్రత్తలతో ప్రారంభించండి.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పంక్తుల గురించి ఇట్లనిరి. సరే దీనిని అనువదించి ఇవ్వగలరు. అఖ్బారె అహ్మదియ్యలో కూడ ఇవ్వుము. వెబ్‌సైట్ మీద కూడ ప్రదర్శించగలరు.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి.** వివాహ సంబంధములు తమ తరపున వెతుకు వారు వెతకవచ్చును. కాని వారి కృషి ఫలించిన తర్వాత సంబంధము కుదిరిన తర్వాత మీ పట్టిక నుండి తొలగించబడుటకు మీకు తెలుపవలెను. వెంట వెంటనే మీకు సమాచారము అందవలెను. నిశ్చితార్థం - వివాహమునకు మధ్య నాలుగైదు నెలల గడువు యుండును. నిశ్చితార్థం జరిగిన తర్వాత మరొకరు సంబంధము తీసుకొని పోయినచో నచ్చును. అప్పుడు గతములో కుదిరిన సంబంధమును తిరస్కరింతురు. తద్వారా సమస్య ఏర్పడును.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి.** ఇంగ్లాండ్ నుండి బయట మేము సంబంధము చేసుకోమని అమ్మాయిలు అనుట పొరపాటు. ఇలా ఇతరులను చెడగొట్టువారగుదురు.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి.** మీరు క్రమం తప్పకుండా మీ నివేదికలను పంపగలరు. మీ విషయములు నాకు తెలియడం లేదు.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి.** జమాఅత్ శిక్షణ విభాగములు శక్తిమేర పని చేయడం లేదు. కొన్ని గృహములలో అమ్మాయిలు పెద్ద వయస్సుకు చేరును. వయసు అధికమగును. తల్లిదండ్రులు కనులు మూసుకొందురు. అమ్మాయి స్వయముగా తనకు నచ్చిన సంబంధము చేసుకొనును.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి.** ఈ వివాహ సంబంధముల శాఖ చాలా ప్రధానమైనది. మీరు దీనిని ప్రత్యేకంగా గమనించవలెను. క్రమం తప్పకుంగా నివేదిక రావలెను.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి.** అమ్మాయిలు నిస్సంకోచముగా మాట్లాడుటకు వారికి విడిగా సదస్సులు నిర్వహించవలెను.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి.** అబ్బాయిలు నిస్సంకోచముగా మాట్లాడుటకు వారికి విడిగా సదస్సులు నిర్వహించవలెను.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి.** తాత్కాలిక ప్రయోజనము, కోరికల కొరకు తమ భావి తరాలను జమాఅత్ నుండి దూరము చేయకూడదు. తమ బంధుత్వములను రక్షించుకొనుటతో పాటు తమ భావి తరాలను కూడ రక్షించుకొనుము. తమ సంతాన రక్షణ కొరకు త్యాగమివ్వగలరు. తమలో విశాల ఉత్సాహము, ఓర్పును కలిగించుకొనుము.

**హుజూరె అన్వర్ ఇట్లనిరి.** మనము అహ్మదీయులము ఎందుకో అను భావన కలిగించవలెను. దీని ప్రాముఖ్యత ఏమిటి. మనమెలా మన వ్యక్తిత్వమును రక్షించుకోవలెను. చిన్న చిన్న విషయములే, మనమెందుకు అహ్మదీయులమో, మసీహ్ మౌవూద్‌ను ఎందుకు విశ్వసించినామో అందరికి తెలుసు.